Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 21] AMARAVATI, TUESDAY, 1st DECEMBER, 2020.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 1st December, 2020.

## L. A. Bill No. 21 of 2020

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ASSIGNED LANDS (PROHIBITION OF TRANSFERS) ACT, 1977.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy First Year of the Republic of India as follows,-

1. (1) This Act maybe called the Andhra Pradesh Assigned Lands(Prohibition of Transfers) (Amendment) Act, 2020. *Short Title and commencement.*

(2) It shall be deemed to have come into force on and from the 15th September, 2020.

2. In the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977(herein after referred to as the principal Act), in Section 2, in clause(6), for the word, "Lease" wherever it occurs, the words "Lease (except in the case of Lease to the Andhra Pradesh Green Energy Corporation Ltd., for use as deemed fit and including for usage of non-agriculture purpose)" shall be substituted. *Amendment of section 2. Act No.9 of 1977*

3. In the Principal Act, in Section 3,- *Amendment of section 3.*

(i) in sub-section (2), for the word, "Lease", the words "Lease (except in the case of Lease to the Andhra Pradesh Green Energy Corporation Ltd., for

use as deemed fit and including for usage of non-agriculture purpose)" shall be substituted.

(ii) in sub-section (2A), for the word, "Lease", the words "Lease (except in the case of Lease to the Andhra Pradesh Green Energy Corporation Ltd., for use as deemed fit and including for usage of non-agriculture purpose)" shall be substituted.

Repeal of Ordinance No. 11 of 2020.

**4.** The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance,2020 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

Government have decided to implement the 'Solar Power Project Scheme' by establishing 10,000 MWs of Solar Power Projects in the State of Andhra Pradesh. Accordingly orders have been issued vide G.O.Ms.No. 18 Energy(Power-I) Department, Dated 15-06-2020. The Andhra Pradesh Green Energy Corporation Ltd.,(APGECL) is the Executing Agency for implementation of the project. As per the said G.O., "Every Land parcel has a mix of Government Land, Assigned land and private patta lands. Revenue Department shall take action for making necessary amendments to Section 3(1) of the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act of 1977 (PoT Act) as well as other parts of the Act, as deemed fit, to facilitate leasing of Land by APGECL from assignees for establishing Solar Projects."

As per the provisions of the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977, Lease of Assigned Lands is not permitted either to private or Government entities. Basically, the lands are assigned to landless poor persons for cultivation to make livelihood and no assignee shall transfer any assigned land and no person shall acquire any assigned land either by purchase, gift, lease, mortgage, exchange or otherwise under Section 3 of the said Act.

Where assigned lands are acquired/being acquired by APIIC for development of Industrial Parks and Economic Zones to augment the pace of the industrial/economic development of the State, the APIIC is paying compensation to the assignees as per G.O.Ms.No.259, Revenue(Assn.I) Department, dt.21.06.2016, r/w G.O.Ms.No. 106 Revenue(Assn.I) Department., dt. 16.03.2017.

Sub-clause (iv) under clause (b) of Para 3 of Government Land Policy in G.O.Ms.No.571, Revenue (Assn.I) Department, dt. 14.09.2012 specifies that the assignees (who relinquish their D-Form patta land and whose land is resumed for public purpose) shall be paid ex-gratia/compensation as per Rules in force and on par with private patta lands.

Andhra Pradesh Green Energy Corporation Ltd.(APGECL)(100% subsidiary of AP-Genco under the Companies Act, 2013) is an Executive Agency for establishment of 10,000 MW Solar Power Project in the State on the Assigned/ Patta lands on lease basis.

To facilitate leasing of land by Andhra Pradesh Green Energy Corporation Ltd. (APGECL) from assignees for establishing 10,000 MWs of Solar Power Projects in the State, necessary amendments are required to the Andhra Pradesh Assigned Lands (Prohibition of

To achieve the above object, Government have decided to amend the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977 (Act No.9 of 1977) suitably.

As the Legislature of the State was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2020 was promulgated by His Excellency the Governor on the 13th September, 2020 which has been published in the Andhra Pradesh Gazette on 15th September, 2020.

The Bill seeks to replace the above said Ordinance and to give effect to the decision.

**DHARMANA KRISHNA DAS,**
DEPUTY CHIEF MINISTER
REVENUE, REGISTRATIONS & STAMPS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2020, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DHARMANA KRISHNA DAS,**
DEPUTY CHIEF MINISTER
REVENUE, REGISTRATIONS & STAMPS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2020, డిసెంబరు నెల, 1వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2020లోని 21వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది,-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2020, సెప్టెంబరు 15వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1977లో 9వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977 (ఇందు ఇక మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (6)లో "లీజు" అను పదము వచ్చిన ప్రతిచోట దానికి బదులుగా "లీజు (ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషను లిమిటెడ్ విషయములో వ్యవసాయేతర ప్రయోజన వినియోగముతో సహా యుక్తమని భావించినట్టి ఉపయోగార్థము తప్ప)" అను పదములను ఉంచవలెను.

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టపు 3వ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (2)లో "లీజు" అను పదమునకు బదులుగా "లీజు (ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషను లిమిటెడ్ విషయములో వ్యవసాయేతర ప్రయోజన వినియోగముతో సహా యుక్తమని భావించినట్టి ఉపయోగార్థము తప్ప)" అను పదములను ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (2ఎ)లో "లీజు" అను పదమునకు బదులుగా "లీజు (ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషను లిమిటెడ్ విషయములో వ్యవసాయేతర ప్రయోజన వినియోగముతో సహా యుక్తమని భావించినట్టి ఉపయోగార్థము తప్ప)" అను పదములను ఉంచవలెను.

2020లోని 11వ అధ్యాదేశము రద్దు.

4. ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) అధ్యాదేశము, 2020 ఇందు మూలముగా రద్దు చేయబడినది.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో 10,000 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్రాజెక్టులను స్థాపించుట ద్వారా 'సౌర విద్యుత్ ప్రాజెక్టు పథకం'ను అమలుచేయుటకు ప్రభుత్వము నిర్ణయించింది. ఆ ప్రకారంగా 15-06-2020 తేదీగల విద్యుత్ (పవర్-I) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.18 ద్వారా ఉత్తరువులను జారీ చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపి.జి.ఇ.సి.ఎల్) సదరు ప్రాజెక్టును అమలుచేయుటకు అమలు ఏజెన్సీగా ఉన్నది. సదరు జి.ఓ ప్రకారం, "ప్రతి భూభాగంలో ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూమి మరియు ప్రైవేటు పట్టా భూములు కలిపి ఉన్నాయి. రెవెన్యూశాఖ, సౌర ప్రాజెక్టులను స్థాపించుట కొరకు అసైనీల నుండి ఏపిజిఇసిఎల్ భూమి లీజుకు తీసుకొనుటకు వీలుకల్పించడానికిగాను యుక్తమని భావించునట్లుగా ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977 (పిఓటి చట్టము)లోని 3(1) పరిచ్ఛేదమునకు అదే విధముగా చట్టములోని ఇతర భాగములకు అవసరమైన సవరణలను చేయుటకు చర్య తీసుకొనవలెను."

ఆంధ్రప్రదేశ్ అసైన్ చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977లోని నిబంధనల ప్రకారం, ప్రైవేటు సంస్థలకు గాని లేక ప్రభుత్వ సంస్థలకు గాని అసైన్ చేయబడిన భూముల లీజును అనుమతించుట జరుగదు. అసలు ఆ భూములను జీవనోపాధి కొరకు సాగు చేసుకోవడానికై భూమిలేని పేదవారికి ఇవ్వడం జరిగింది. మరియు ఏ వ్యక్తి అయినా సదరు చట్టములోని 3వ పరిచ్ఛేదము క్రింద కొనుగోలు, బహుమతి, లీజు, తనఖా, మార్పిడి ద్వారా లేక ఇతర విధంగా ఏదేని అసైను చేసిన భూమిని ఆర్జించరాదు.

రాష్ట్రంలో పారిశ్రామిక/ఆర్థిక అభివృద్ధి గమనాన్ని పెంచడానికి పారిశ్రామిక పార్కులు మరియు ఆర్థిక మండలులను అభివృద్ధి చేయుట కొరకు ఏపిఐఐసిచే అసైన్ భూములు సేకరించబడినపుడు/సేకరించబడుతున్నపుడు, 16-3-2017 తేదీగల రెవెన్యూ (ఎఎస్ఎస్ఎన్.I) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.106తో కలుపుకొని 21-6-2016 తేదీగల రెవెన్యూ (ఎఎస్ఎస్ఎన్.I) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.259 ప్రకారం అసైనీలకు ఏపిఐఐసి పరిహారమును చెల్లిస్తున్నది.

అమలులో ఉన్న నియమావళి మేరకు మరియు ప్రైవేటు పట్టా భూములతో సమానంగా, ఎక్స్‌గ్రేషియా/పరిహారమును అసైనీలకు (డి-ఫారం పట్టా భూములను వదులుకొనినవారు మరియు ప్రజా ప్రయోజనము నిమిత్తం తిరిగి తీసుకొనబడిన భూములు గలవారు) చెల్లించవలెనని, 14-9-2012 తేదీగల రెవెన్యూ (ఎఎస్ఎస్ఎన్.I) శాఖ, జి.ఓ. ఎంఎస్‌నెం.571 లోని ప్రభుత్వ భూమి విధానం యొక్క 3వ పేరాలోని ఖండము (బి) క్రింద ఉప-ఖండము (iv) నిర్దిష్టపరుస్తున్నది.

లీజు ప్రాతిపదికపై రాష్ట్రంలోని అసైన్ చేయబడిన/పట్టా భూములపై 10,000 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్రాజెక్టు స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిజిఇసిఎల్) (కంపెనీల చట్టము, 2013 క్రింద ఏపి-జెన్‌కోకు 100 శాతం అనుబంధ సంస్థ) అమలు సంస్థగా ఉంది.

రాష్ట్రంలో 10,000 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్రాజెక్టులను స్థాపించుటకు అసైనీల నుండి ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిజిఇసిఎల్) భూమిని లీజుకు తీసుకొనుటకు వీలు కల్పించడానికిగాను ఆంధ్రప్రదేశ్ అసైన్ చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977కు అవసరమైన సవరణలు చేయవలసివుంది.

పై లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ అసైన్ చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977 (1977లో 9వ చట్టము)ను తగిన విధంగా సవరించాలని నిర్ణయించింది.

రాష్ట్ర శాసనసభ ప్రొరోగ్ చేయబడి అప్పుడు సమావేశములో లేనందుననూ మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలుచేయవలెనని భావించినందుననూ ఆంధ్రప్రదేశ్ అసైన్ చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) అధ్యాదేశము, 2020ను, 2020, సెప్టెంబరు 13వ తేదీన మాన్యశ్రీ గవర్నరు జారీ చేశారు. దీనిని 2020 సెప్టెంబరు 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం జరిగింది.

ఈ బిల్లు పై అధ్యాదేశము స్థానే మరియు పై నిర్ణయాన్ని అమలుచేయుటకు ఉద్దేశిస్తుంది.

**ధర్మాన కృష్ణదాస్**
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపులు

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన కృష్ణదాస్
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపులు

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.